RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 154 బుధవారం, ఏప్రిల్ 02 2025 , పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH



## హెచ్‌సియూ భూ వివాదంపై
# ప్రభుత్వం దృష్టి

●మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష ●విపక్షాల విమర్శలకు స్పష్టమైన సమాధానం ●బిల్లీరావు చేతిలో ఉన్న భూములను కొట్లాడి సాధించాం ●మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు

**హైదరాబాద్,ఏప్రిల్1:** హెచ్‌సియూ భూ వివాదంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ విషయంలో నిజానిజాలను ప్రజల ముందుంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్ అధ్యక్షతన పలువురు మంత్రులు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భేటీ అయ్యారు. ఈ భేటీలో పూర్వాపరాలను చర్చించారు. అనంతరం మంత్రులు భట్టి, శ్రీధర్ బాబులు సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఆస్తి, ఒక అంగుళం భూమిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంలో కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలతో అనుసంధానంగా ఉన్న సంఘాలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వర్సిటీ భూమి వర్సిటీకే ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పనికి అడ్డుతగిలితే ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. సచివాలయంలో నిర్వహించిన మంత్రుల మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. కంచె గచ్చిబౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హెచ్ సీయూ ఇంచు భూమి కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. హెచ్ సీయూ భూములను గుంజుకుంటున్నారని సోషల్ మీడియాలో ప్రచారం

వివరాలు 2లో



## నేడు వక్ఫ్ బిల్లుపై
# సమగ్ర చర్చ

● బిఎసి సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్

● ఎంపిలకు విప్ జారీ చేసిన బిజెపి

**/న్యూఢిల్లీ,ఏప్రిల్ 01:** నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ జరుగనున్న నేపథ్యంలో నిర్వహించిన బిఎసి సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్ చేసింది. కేంద్రం

వివరాలు 2లో

## హెచ్‌సీయూ భూముల్లో
# కాంగ్రెస్ విధ్వంసం

- ఆభూములపై సుప్రీంకోర్టులో కేసులున్నాయి
- చదును పేరుతో కోర్టు ధిక్కారణ
- భూముల వేలం ప్రక్రియతో కాంగ్రెస్ అరాచకానికి పరాకాష్ట
- కేంద్రమంత్రి బండిసంజయ్ ఆగ్రహం



**హైదరాబాద్,ఏప్రిల్1:** కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదని, అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీం కోర్టుతీర్పులు న్నాయని ఆయన అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందని, వట ఫౌండేషన్ అనే ఎన్‌జీవో దాఖలు చేసిన కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. ఆ భూములను వేలం

వివరాలు 2లో



## సన్నబియ్యం పంపిణీలో తేడా రాకుండా చూడాలి

**కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి**

**/హైదరాబాద్,ఏప్రిల్1:** సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించేందుకు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, అందుకు తగిన విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సమీక్షించారు.

వివరాలు 2లో

## కాంగ్రెస్ పాలనలో
# రైతుల కళ్లల్లో నీళ్లు

- ఇలాంటి దుస్థితి వస్తుందనుకోలేదు
- రజతోత్సవ సభపై వరంగల్ నేతలో కేసిఆర్ చర్చ



**గజ్వేల్,ఏప్రిల్1:** కాంగ్రెస్ పాలన అంటేనే వింతైన పాలన అని.. రాష్ట్రంలో మార్పు కోరుకున్న రైతుల కళ్లలో కన్నీళ్లే మిగిలాయని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని.. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఉండాలని అన్నారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. భారాస రజతోత్సవ సభ కోసం జనం ఆతృతతో ఎదురుచూస్తున్నారని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తారని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేసీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. బుధవారం

వివరాలు 2లో




## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

2లో

## కాంగ్రెస్ అధిష్టానానికి సీనియర్ నేత జానారెడ్డి లేఖ



2లో

## లెక్కలు తీస్తే
# బొక్కలు విరుగుతాయ్

- హెచ్‌సీయూ భూములపై రామేశ్వరరావు కన్ను
- హెచ్‌సీయూ భూములపై ఆనాడు కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదు
- ఘాటుగా స్పందించిన టీపీసీసీ మహేశ్‌కుమార్‌గౌడ్



**/హైదరాబాద్,ఏప్రిల్1:** హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని యూని వర్సిటీల భూములపై సర్వే వేయించి కాపాడాలని ముఖ్యమంత్రికి రిక్వెస్ట్ చేస్తానన్నారు. లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయన్నారు. హెచ్‌సీయూ కోసం ఇందిరా గాంధీ 2500 ఎకరాలు ఇచ్చారని తెలిపారు. కేటీఆర్, కిషన్ రెడ్డి చేతిలో చెయ్యేసి చెప్పు బావ అనే లాగా వ్యవహరి స్తున్నారని మండిపడ్డారు. రామేశ్వర రావు కన్ను హెచ్‌సీయూ భూములపై పడిందన్నారు. కోర్టులో ఉన్న కారణంగా భూములను కొల్లగొట్టలేక పోయారని తెలిపారు. హెచ్‌సీయూ అన్యాక్రాంత భూముల్లో మై హోం విహంగ భవనం వెలిసిందంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల్లో మైహోం భవనాలు కట్టారని... అప్పుడు బీజేపీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అక్కడ రోడ్లు వేశారని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ బినామీలకు భూములు ఇచ్చేపుడు వన్య ప్రాణులు కనపడలేదా అని నిలదీశారు.

వివరాలు 2లో

## పేదల ఇండ్ల కూల్చివేతకు
# వెళ్లిన బుల్డోజర్లు



- మళ్లీ హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి..
- రేవంత్‌ది బుల్డోజర్ల పాలన అనటానికి ఇదే నిదర్శనం
- ఎందుకు కాంగ్రెస్‌కు పాలన అప్పగించామని అన్నివర్గాల మనోవేదన
- కాంగ్రెస్ పాలన తీరుపై కేటీఆర్ ఆగ్రహం

2లో

## పేదల ఆత్మగౌరవం పెంచేలా
# సన్నబియ్యం పంపిణీ

- మోడీ ఫోటోలు పెట్టాలన్న బండి వ్యాఖ్యలకు కౌంటర్
- ఆదాయం సమకూరుస్తున్న సిఎంల ఫోటోలు చాలా పెట్టాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య



2లో

## పని చేసే సిబ్బందికి గుర్తింపు



**మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:**పేకాట ఆడుతున్న వారిని పట్టుకున్న కేసులో సిబ్బందికి నగదు రివార్డ్ అందించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ 2023 సం. నవంబర్ నెలలో కోదాడ పట్టణంలో ఒక ఇంట్లో పేకాట ఆడుతున్న దానిపై సమాచారం సేకరించి పేకాటరాయుళ్లను అరెస్టు చేసి 68 వేల రూపాయలు సీజ్ చేసి కేసు కోర్టుకు పంపడం జరిగినది. సీజ్ చేసి కోర్టుకు పంపిన 68 వేల రూపాయల నగదులో 34 వేల రూపాయలు పోలీసు లకు రివార్డ్ గా ఇస్తూ కోర్టు ఉత్తర్వులు ఇవ్వడం జరిగినది. దీనిలో బాగా పని చేసిన అప్పటి ఇన్స్పెక్టర్ రాము, ఎస్సై రామాంజనేయులు, కానిస్టేబుల్స్ ఆంజనేయులు,సతీష్, వెంకటేశ్వర్లు, శ్రీను లకు రివార్డ్ అమౌంట్ అను అందించారు.

పూర్ణ నంది తెలుగు తేజం పురస్కారాన్ని అందుకున్నా

## బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేదీ, 01 ,ఏప్రిల్:**
ప్రజా ప్రతినిధిగా వ్యాపారవేత్తగా రంగం ఏదైనా తనదైన సైలిలో ప్రజల సమస్యలపై పోరాడి గ్రామీణ మహిళల్లో చైతన్యం కొరకై అనేక కార్య క్రమాలు చేసి కోనరావుపేట మండల పరిసర ప్రాంతాలలోని మహిళలకి తలలో నాలికల కష్టాల లో పెద్దక్కల వారి బాగోగులు తెలుసుకుంటూ వారితో మమేకమై అందించిన సేవలకు గుర్తింపు గా పూర్ణ నంది తెలుగు తేజం పురస్కారాన్ని అందుకున్నా బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షు రాలు పల్లం అన్నపూర్ణ

## జే.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ , మేనేజర్ లను మర్యాదపూర్వకంగా కలిసి శుభకాంక్షలు తెలిపిన ఐ.ఎన్.టి.యు.సి నాయకులు...





**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 01:**సత్తుపల్లి సింగరేణి జే.వి.ఆర్ ఓసిలో ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ , మేనేజర్ రాజేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఐఎన్టియుసి బృందం. భవిష్యత్తులో సింగరేణి సంస్థ పురో అభివృద్ధికి నిర్దేశిత లక్ష్యం సాధించుటకు ఐఎన్టీయూసీ యూనియన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. సత్తుపల్లి ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ నాగప్రకాష్ , అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు కోటి , ఐ. వి రెడ్డి , సురేష్ , పొట్టి కిరణ్ , సుదర్శన్ ,తిరుమలరావు , రాజేందర్ , రాంచందర్ , సట్రాక్ బాబు , మురళి , కిషన్ రావు , లింగమూర్తి ,సదయ ,చంద్రశేఖర్ ,సందీప్ ,దసరి శ్రీనివాస్ ,కనకరావు , రమేష్ , మాలోత్తు అశోక్ , ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## కేవీ స్కూల్ కి బస్ ప్రారంభం



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేదీ ,01 ,ఏప్రిల్:**సిరిసిల్ల పట్టణంలో నిర్వహిస్తున్న కేంద్రీయ విద్యాలయ పాఠశాల(కేవీ స్కూల్)ని తంగళ్లపల్లి మండలం లోని పద్మనగర్ లో గల సొంత భవనంలోకి మార్చాగ విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు మంగళవారం రోజున సిరిసిల్ల కొత్త బస్టాండ్ నుండి బస్ ని సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాష్ రావు కొబ్బరికాయ కొట్టి బస్ ని ప్రారంబించారు.సుమారు 180 మంది విద్యార్థులు సిరిసిల్ల పట్టణం నుండి విద్యాభ్యాసం కోసం కేవీ స్కూల్ కి వెళ్లనున్నారు.. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆర్.టి.సి ని లాభాల్లోకి తీసుకురావాలని కోరారు. .విద్యార్థుల కోసం మరో బస్ ని కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి రోజు ఈ బస్ ఉదయం 7:30 నిమిషాలకి కొత్త బస్ స్టాండ్ నుండి ప్రారంభం అయ్యి పాత బస్టాండ్,గాంధీ చౌక్,పోలీస్ స్టేషన్ వద్ద విద్యార్థులను ఎక్కించుకొని వెళ్తుందని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు డిపో మేనేజర్ గారిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్ వైజర్ వర్జిలాల్, కంట్రోలర్ రామ్ రెడ్డి, కార్గో డి.ఎం.ఈ శేఖర్ రావు, ఆర్. టి. సి సిబ్బంది మరియు విద్యార్థుల తల్లి దండ్రులు పెద్ది నవీన్ కుమార్,బండరాజు, కొండికొప్పుల రవి , తడుకల సురేష్,శ్రీనివాస్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# మహిళల, విద్యార్థినీల భద్రతకు భరోసా కల్పిస్తున్న జిల్లా షీ టీమ్

### జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపిఎస్., గారు.



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేదీ , 01,ఏప్రిల్:**ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ విద్యార్థినులు,మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీటీంకి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడ్కైన ల్కెంగిక వేధింపులకు గురౌవుతున్న, ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు, విద్యార్థునులు, బాలికలు మౌనంగా ఉండకుండా, ధైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా ఆకతయులు మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ గారు తెలిపారు

# రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం

### అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా పథకాల అమలు మంత్రి పొన్నం ప్రభాకర్



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేదీ, 01, ఏప్రిల్:**సిరిసిల్లలో సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలిసి ప్రారంభించిన మంత్రిదరాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద ఉన్న రేషన్ దుకాణంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ మహేష్ బీ గితే తో కలిసి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని మంత్రి, విప్, కలెక్టర్, ఎస్పీ తదితరులతో కలిసి పంపిణీ చేశారు అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు రాష్ట్రంలోని 17,263 రేషన్ దుకాణాల్లో రెండు లక్షల 91 కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తుందని వివరించారు. దాదాపు 60 వేల ఉద్యోగాలను తమ ప్రభుత్వం భర్తీ చేసిందని గుర్తు చేశారు. మహిళల అందరికీ ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,రూ. 500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. మహిళా మణులను కోటీశ్వరులుగా చేయాలని సదుద్దేశంతో ఇప్పటికే ఇందిరా మహిళా శక్తి కింద వివిధ యూనిట్లు ప్రారంభించామని తెలిపారు. అలాగే సోలార్ యూనిట్లు మహిళా సంఘాలకు బస్సులు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. సన్న సన్న ధాన్యం పండించే రైతులకు క్వింటాల్కు అదనంగా 500 అందజేస్తూ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఆర్టీసీకి నూతన బస్సులు అందజేస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందజేస్తున్నామని వివరించారు.

**జిల్లాలోని 345 రేషన్ దుకాణాలు ద్వారా..**

రాష్ట్ర ప్రభుత్వం సోషియో ఎకనామిక్ సర్వే ను ఇటీవల నిర్వహించిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లును ఆమోదించిందని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని నేత కార్మికుల కు భరోసా కల్పిస్తూ గత బకాయిలను విడుదల చేసిందని,అలాగే యార్న్ బ్యాంకును ప్రారంభించిందని వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. దాదాపు 20వేల కోట్ల రూపాయల రైతుల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని వెల్లడించారు. త్వరలో పెన్షన్ పంపిణీ ఇతర కార్యక్రమాలను ప్రారంభించనున్నామని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని ప్రకటించారు. జిల్లాలోని 345 రేషన్ దుకాణాలు ద్వారా లక్ష 70 వేల రేషన్ కార్డుల లబ్ధిదారులకు 3275 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు. ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప, అదరపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి పౌర సరఫరాల మేనేజర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పొడిగింపు...

### ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రాజీవ్ యువ వికాసం పథకంపై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:** రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ యువకులకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా 100 శాతం సబ్సిడీ పై 50 వేల యూనిట్, 90 శాతం సబ్సిడీ పై లక్ష రూపాయల యూనిట్, 80 శాతం సబ్సిడీతో 2 లక్షల రూపాయల యూనిట్, 70 శాతం సబ్సిడీతో 4 లక్షల వరకు యూనిట్ లను యువకులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తుందని అన్నారు. చిన్న నీటి పారుదల రంగంలో యూనిట్ ఏర్పాటు చేసుకునే వారికి 100 శాతం సబ్సిడీ, దుర్భల సమూహాలకు లక్ష రూపాయల వరకు 90 శాతం సబ్సిడీ ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి లక్షా 50 వేల రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని, తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తుదారుని పేరు లేని పక్షంలో మాత్రమే ఆదాయ సర్టిఫికెట్ సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.వ్యవసాయేతర పథకాలకు అభ్యర్థుల వయస్సు 21 నుంచి 55 మధ్యలో ఉండాలని, వ్యవసాయ అనుబంధ రంగాల యూనిట్ల ఏర్పాటుదారులకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 5 సంవత్సరాలకు కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ఉపాధి పథకం మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణపత్రం, కుల ధృవీకరణ, రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికేట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, దుర్భల సమూహ ధ్రువీకరణ మండల శాఖ కమిటీ ద్వారా జారీ చేసిన పత్రంతో పాటు ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేయాలని అన్నారు.లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు జారీ చేయడంతో పాటు యూనిట్ గ్రౌండింగ్, వ్యాపార నిర్వహణలో పాటించాల్సిన సూత్రాలపై శిక్షణ కూడా అందిస్తామని, ఆసక్తిగల యువకులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి





**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:**రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని దమ్మకపల్లి, కొండపాక గ్రామాల్లో మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిట్టి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు,ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా పోషకారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావ్వగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ దిలీప్ నాయక్, ఆర్ఐ బాలకిషన్, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేశం, ఐ ఎన్ యు సి ద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్, మండల అధ్యక్షుడు వాసరి లింగారావు, మాజీ ఎంపీపీ మంచాల అనసూయ కనుక రాములు, మాజీ ఉపసర్పంచ్ నరసింహారావు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు వీరబ్రహ్మం, శ్రావణ్, ఆకారం సరోజ శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి కొమ్ము భానుచ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొంచెం రవి, తమక్కపల్లి మాజీ సర్పంచ్ నీల మల్లేశం,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునేలా యువతను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రోత్సహించాలి

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 1:**రాజీవ్ యువ వికాసం పథకానికి మండలం నుండి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునేలా యువతను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రోత్సహించాలి అని చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఒక ప్రకటన లో తెలిపారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతు,మండలం ఉన్న యువత రాజీవ్ యువ వికాసానికి వీలైనంత ఎక్కువ మంది అర్హులైన వారు దరఖాస్తు చేసుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కార్యకర్తలను కోరారు,రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది, మండల అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను కోరారు, సీఎం రేవంత్ రెడ్డి ఆశయం నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో, రాష్టం లో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుందని, అధికారులు అంతా మనసుపెట్టి పనిచేయాలని, దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఏ ప్రభుత్వం యువత పై ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదన్నారు. రాజీవ్ యువ వికాసం పై మండలం లోని గ్రామాలలో ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ ఇతర వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి మండలం లో అత్యధిక సంఖ్యలో నిరుద్యోగ యువకులు దరఖాస్తు చేసుకునేలా మండల అధికారులు, పంచాయతీ సెక్రటరీ లు, నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు,. కుల ఆదాయ ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే రెవెన్యూ అధికారులు కుల ఆదాయ ధ్రువపత్రాలు మంజూరు చేయాలన్నారు. రూ 50 వేల లోపు రుణం తీసుకున్న వారికి 100% రాయితీ , రూ లక్ష లోపు రుణం తీసుకున్న వారికి 90 శాతం రాయితీ, రెండు లక్షల వరకు రుణం తీసుకున్న వారికి 80% రాయితీ 2 లక్షల నుంచి నాలుగు లక్షల వరకు రుణం తీసుకున్న వారికి 70% రాయితీ లభిస్తుందని ఈ విషయంపై దరఖాస్తుదారులకు మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ లు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ పథకం లో ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి మాత్రమే వర్తిస్తుంది అన్న విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ పథకం రూ.రెండు లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న వారందరూ అర్హులన్నారు. దరఖాస్తు దారుడు ఈ పథకం కోసం, తమ దగ్గర ఉన్న రేషన్ కార్డు,ఆధార్ కార్డు కుల ఆదాయ ధ్రువపత్రాలతో దరఖాస్తుదారులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని మండల పరిషత్ కార్యాలయాల లో ఉన్న ప్రజాపాలన కేంద్రాలలో తమ దరఖాస్తుల సంబంధిత పత్రాల కాపీలను అందజేయాలని సూచించారు రెవెన్యూ అధికారుల వద్ద పెండింగ్ ఉన్న కుల ,ఆదాయ ధ్రువపత్రాలను వెంటనే అందజేయాలని కోరారు,ప్రభుత్వం రాజు యువ వికాసం పథకం గడువును ఏప్రిల్ 14 వరకు పొడిగించిందని తెలిపారు

# నేడు కాంగ్రెస్ ప్రభుత్వంపై సీపీఎం నిరసనలు!




**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 01 :**తల్లాడ స్థానిక సిపిఎం ఆఫీస్ లో జరిగిన విలేకరుల సమావేశంలో సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన అని చెప్పి ఉద్యమాలపై గత ప్రభుత్వ పద్ధతినే కొనసాగిస్తుందని అన్నారు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని వేలం వేయటాన్ని నిరసిస్తూ గత కొన్ని రోజులుగా యూనివర్సిటీ విద్యార్థులు పోరాటం సాగిస్తున్నారని పోరాటానికి నాయకత్వం వహించిన విద్యార్థిని విద్యార్థులను అరెస్ట్ చేస్తున్నారని ఈ పోరాటానికి మద్దతుగా సిపిఎం పార్టీ నిలిచింది పోరాడుతుందని అన్నారు అరెస్టు చేసిన విద్యార్థులను విడుదల చేయాలని యూనివర్సిటీ భూములను కాపాడాలని కోరుతూ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకులను అరెస్టు చేయటం అప్రజాస్వామిక చర్య అని అన్నారు దీనికి నిరసనగా సత్తుపల్లి డివిజన్ లోని ది 02 04 2025 బుధవారం అన్ని మండల కేంద్రాల్లో గ్రామాల్లో నిరసన లు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ నిరసనలో తెలంగాణ ప్రజలు అందరూ తమ పిల్లల చదువుల కోసం భవిష్యత్తు తరాల విద్యార్థుల ప్రయోజనాలను కాపాడుకోవడానికి నిరసనల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో: డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు అయినాల రామలింగేశ్వర రావు, డివిజన్ కమిటీ సభ్యులు నల్లమోతు మోహన్ రావు,శీలం పకీరమ్మ తల్లాడ మండల కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులను ఖండించండి హెచ్ సి యు భూములను కాపాడండి.....

### జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో



**మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ:**చేర్యాల మండల, పట్టణ సిపిఎం కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేయడం సరైంది కాదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్టా రాజ్యాంగా వ్యవహరిస్తూ యూనివర్సిటీ భూములను అమ్ముకోవడం దుర్మార్గమని దీనిని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈరోజు నిరసన కార్యక్రమాలు చేపట్టడం తో ముందస్తు అరెస్టులు చేయడం సరైంది కాదని తెలంగాణ రాష్ట్ర అధికార కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుసుకొని యూనివర్సిటీ భూములను అమ్మేసే కార్యక్రమాన్ని నిలిపివేయాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యుడు కొంగరి వెంకట మావో ఖండించారు. అరెస్ట్ అయిన వారిలో చేర్యాల పట్టణ కార్యదర్శి రాల్ల బండి నాగరాజు, పార్టీ కార్యకర్తలు పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, బోయిన మల్లేశం, రేపాక కుమార్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ అరెస్టులతో, నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని యూనివర్సిటీ భూములను అమ్ముకునే చర్యను మానుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో విద్యార్థి సంఘాలను, ప్రజాసంఘాలను, వామపక్ష పార్టీలను కలుపుకొని రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగించి ప్రభుత్వం వెనకడుగేసే పరిస్థితులు రాష్ట్రంలో తెస్తామని యావత్ ప్రజలు, మేధావులు, ప్రజాస్వామ్య వాదులు ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలను నిరసించాలని, యూనివర్సిటీ భూముల పరిరక్షణ పోరాటాల్లో స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# డిల్లీ వెళ్లిన టిపిసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్

### నియోజకవర్గంలోని పలువురు బిసి నాయకులు



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జిల్లా:**బలహీన వర్గాలకు విద్య,ఉద్యోగ,రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడానికి రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.అందుకు నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు.ఈ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే వరకు విశ్రమించేది లేదని శాసనసభ వేదికగా ఇటీవల స్పష్టం చేశారు.బలహీన వర్గాలకు విద్య,ఉద్యోగ,అలాగే రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి సంబంధించి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శాసనసభలో ప్రతిపాదించిన రెండు వేర్వేరు బిల్లులపై ముఖ్యమంత్రి మాట్లాడారు.ఈ విషయం లో రాజకీయ పార్టీల నాయకులందరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారిని కలుద్దామని చెప్పారు.అందుకు ప్రధాన ప్రతిక్ష నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారితో పాటు అందరం కలిసికట్టుగా కేంద్ర ప్రభుత్వం వద్దకు వెళదామని అన్నారు.శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లుకు మద్దతుగా రాజకీయాలకు అతీతంగా,సిద్ధాంతాలకు అతీతంగా జెండాలు, ఎజెండాలకు అతీతంగా బలహీన వర్గాలకు అండగా ఏకాభిప్రాయంతో నిలబడ్డాయని ఒక సందేశాన్ని పంపించడంలో సహకరించినందుకు ముఖ్యమంత్రి గారు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు.శాస్త్రీయ పద్ధతిలో బీసీల గణాంకాలు తేల్చకుండా రిజర్వేషన్లు 50 శాతానికి మించొద్దని సుప్రీంకోర్టు చెబుతున్నందున,దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణలో పారదర్శకంగా ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ కులగణన సర్వేను చేసి లెక్కలు తేల్చిందని వివరించారు. బీసీ కులగణన విషయంలో 4 ఫిబ్రవరి 2024 మంత్రిమండలి తీర్మానంతో ప్రారంభించి సరిగ్గా ఏడాది పూర్తయ్యేలోగా తిరిగి 4 ఫిబ్రవరి 2025 న శాసనసభలో తీర్మానం ఆమోదించే వరకు జరిగిన ప్రక్రియను ముఖ్యమంత్రి గారు వివరించారు.అందుకు గుర్తుగా ప్రతి ఏడాది ఫిబ్రవరి 4 న సోషల్ జస్టిస్‌డేగా నిర్వహించుకోవాలని శాసనసభ ఆమోదించిన విషయాన్నిగుర్తుచేశారు."ప్రభుత్వం నిర్వహించిన సర్వే తేల్చిన లెక్క నూటికి నూరు శాతం కరెక్ట్.ఈ సర్వే ప్రకారం బలహీనవర్గాలు 56 శాతం ఉన్నట్టు తేలింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని గతంలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం.ఇప్పుడు బిల్లు ప్రవేశపెట్టడం ద్వారా చట్టబద్ధత కల్పిస్తున్నాం.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే వరకు విశ్రమించేది లేదు అని అన్నారు. పార్లమెంట్‌లో ఈ అంశాన్ని చర్చించడంతో పాటు సహకరించాలని ప్రధాని మోదీ గారిని కోరుతూ రేపు తేదీ:2/04/2025 డిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి టిపిసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ గారి ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ , మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, నాయకులు కోటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, ఫిర్జాది గూడ అధ్యక్షులు తుంగతుర్తి రవి, గుండ్ల పోచంపల్లి అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, కీసర అధ్యక్షులు కోల కృష్ణ యాదవ్ , ఘాట్కేసర్ అధ్యక్షులు ముత్యాలు యాదవ్‌తో పాటు నియోజకవర్గంలోని పలువురు బిసి నాయకులతో కలసి డిల్లీ వెళ్లారు.

# మన ప్రజాపాలనలో పేదలకు సన్న బియ్యం

### మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ మల్లెపూల శ్రీకాంత్ యాదవ్






**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :**పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్నబియ్యం తినే విధంగా సన్న బియ్యం అందించాలని గొప్ప ఆలోచన చేసి గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఏ నుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క , పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉగాది పండుగ సందర్భంగా ఈ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. మంగళవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు చౌక ధరల దుకాణం (రేషన్ షాపు) లలో ముఖ్యఅతిథిగా పాల్గొని సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి బల్లి శ్రీనివాస్, జవహర్ నగర్ అధ్యక్షులు నంగునూరు అశోక్ గుప్తా, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, నాయకులు బూడిద వెంకటేష్, మాట్ల శ్రీనివాస్, బుజ్జి, కె .రాజుయదవ్ , నాయకం భాస్కర్, చిన్నారెడ్డి, మిట్టు, బొబ్బిలి మంజుల, లతా,సుగుణ ,ప్రభాకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు

# కొమురవెల్లి మండల కేంద్రంలో ఘనంగా కొమ్మూరి రాకేష్, జన్మదిన వేడుకలు



**మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ:**కొమురవెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆదేశానుసారం, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనగాం డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, తనయుడు,యువ నాయకులు కొమ్మూరి రాకేష్ రెడ్డి,జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కాయిత శ్రీనాథ్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి సానాది భాస్కర్,ఐనాపూర్ తాజా మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, దేవస్థానం ధర్మకర్త వల్లాద్రి అంజిరెడ్డి, రసూలాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీకాంత్,ఐనాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం బాలయ్య,తపాస్పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పుట్ట నర్సింహులు, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**-ఆకునూరు, రాంపూర్, చుంచనకోట,ముస్త్యాల గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ**








**మనప్రజాప్రతినిధి// చేర్యాల, జనగామ:**చేర్యాల మండలంలోని ముస్త్యాల, ఆకునూరు, చుంచనకోట, రాంపూర్, గ్రామంలో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సన్నబియాం పథకాన్ని చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మురవి, ఆది శ్రీను, మార్కెట్ ఏ ఎం సి డైరెక్టర్ భైరగోని భాను,మాజీ ఎంపిటిసి సుంకరి శ్రీధర్ గౌడ్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బండారి కనకయ్య, ప్రారంభించారు. పేదలకు ఉచితంగా సన్నబియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ మెకానిక్ షెడ్డు దగ్ధం

**మన ప్రజా ప్రతినిధి// మద్దూరు ఏప్రిల్ 01:** మద్దూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో మంగళవారం రోజు రోజు ఉదయం 9 గంటల సమయం లో ట్రాక్టర్ మెకానిక్ షెడ్డుకు మంటలు అంటుకొని ఆ షెడ్డులో ఉన్న ఇంజన్ ఆయిల్ మరియు డ్రాక్టర్ స్పేర్ పార్ట్స్ దగ్ధం అయ్యాయని షాప్ యజమాని అశోక్ రెడ్డి తెలిపారు.వివరాల్లోకి వెళితే ఉగాది పండుగ సందర్భంగా తమ కుటుంబంతో కలిసి సొంత ఊరు వనపర్తి జిల్లా సవాయిగూడెంనికి వెళ్లడం జరిగిందని మద్దూరు మున్సిపాలిటీ సిబ్బంది వార్డులో శుభ్రం చేసే సందర్భంగా తన షెడ్డు పక్కన ఉన్న చెత్తను అంటి పెట్టడంతో షెడ్డులో ఉన్న సుమారుగా 80 వేల నుంచి 1 లక్ష రూపాయల విలువగల ఆయిల్ డబ్బులు మరియు డ్రాక్టర్ యొక్క స్పేర్ పార్ట్స్ దగ్ధం కావడం జరిగిందని అన్నారు.షెడ్డులో మంటలు రావడంతో ఇరుపక్కల ఉన్న ఇరుగుపొరుగువారు షెడ్డు డోర్ తెరిచి మంటల అర్పడం జరిగిందని అన్నారు.ఈ అంశంపై గ్రామ మున్సిపాలిటీ సిబ్బందికి సమాచారం ఇవ్వగా కమిషనర్ గారికి తెలియజేస్తామని సమాచారం ఇచ్చినట్టు తెలిపారు. సుమారుగా 80 నుంచి 1 లక్ష రూపాయల వరకు నష్టపోవడం వల్ల తనపై ఆర్థికభారం పడడంతో మున్సిపాలిటీ శాఖ అధికారులు తమ వంతుగా తనకు ఆర్థిక సాయం చేయాలని తెలిపారు.

# ఆత్మ కమిటీ డైరెక్టర్లు ను సన్మానించిన దేవేందర్ రెడ్డి



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:**కొండపాక మండలం ఆత్మ కమిటీ డైరెక్టర్‌లు గా ఎన్నుకోబడిన పబ్బోజు వీరబ్రహ్మం, దుంపలపల్లి శ్రావణ్, ఆకారం సరోజ, కు పదవి బాధ్యత స్వీకరించిన సందర్భంగా మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి మాకు శాలువలతో సన్మానించి గౌరవించడం జరిగిందని డైరెక్టర్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఈ ముగ్గురు డైరెక్టర్లను ప్రభుత్వ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని వాళ్లకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంచాల అనసూయ కనక రాములు, ఐ ఎన్ టి యు సి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

# గ్రూప్-1సాధించి అమ్మ కోరిక నెరవేర్చిన ప్రమోద్ సాయి



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 01:** అమ్మకు తన కొడుకు సివిల్ సర్వెంట్ కావాలని కోరిక.గ్రూప్1సాధించి అమ్మ కోరిక నెరవేర్చాడు కొడుకు ప్రమోద్ సాయి.సత్తుపల్లి పట్టణంలో విద్యాభ్యాసం చేసిన విద్యార్థి తాటి ప్రమోద్ సాయి గ్రూప్-1పోస్ట్ సాధించాడు. మండల పరిధిలో గల కాకర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ టీచర్ గా పని చేస్తున్న తాటి సుదర్శనమ్మ పెద్ద కుమారుడే ప్రమోద్ సాయి.రెండో కుమారుడు ప్రదీప్ చంద్ర.వీరి స్వగ్రామం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లోని తాటి సుబ్బన్న గూడెం కాగా విద్యాభ్యాసం సత్తుపల్లి లోనే కొనసాగింది.ప్రమోద్ సాయి విద్యాభ్యాసం సత్తుపల్లి లోని వి.వి. విద్యాలయంలో జరిగింది. ఇంజనీరింగ్ విద్య హైదరాబాదు వి.యన్.ఆర్.విజ్ఞాన జ్యోతిలో పూర్తి చేసారు. తండ్రి తాటి రామచంద్రరావు పిల్లలు చిన్న వయసులో ఉన్నపుడే చనిపోవడంతో అమ్మ సంరక్షణలో పెరిగారు.ఇటీవల ప్రకటించిన గ్రూప్-1ఫలితాలలో 464మార్కులు(హాల్ టికెట్ నెంబర్-240916327) సాధించాడు. రాష్ట్ర ర్యాంకు 317 కాగా యస్.టి. (ఆదివాసి కోయ )సామాజిక వర్గంలో జోన్-1లో 10 వ ర్యాంకు సాధించారు.ఎలాంటి కోచింగ్ తీసుకోలేదు అమ్మ కలను నెరవేర్చాను గ్రూప్-1పరీక్షలకు ఎటువంటి కోచింగ్ తీసుకోకుండా తాను ఇంటి వద్ద స్వయంగా తయారైనట్లు ప్రమోద్ సాయి చెప్పారు.ఢిల్లీ లోని వాజిరం కోచింగ్ సెంటర్ లో ఐఏయస్.శిక్షణ తీసుకుంటున్న సమయంలో 2018లో ఏక్సిడెంట్ కారణంగా తీవ్ర గాయాలయ్యి 6సంవత్సరాల విలువైన కాలాన్ని ఆసుపత్రిలో వైద్య చికిత్స కారణంగా కోల్పోయానని ,ఐనప్పటికీ ఆత్మ విశ్వాసం కోల్పోకుండా తనకు తాను ధైర్యం చెప్పుకుంటూ అమ్మ ప్రోత్సాహంతో చదివి మెయిన్స్ కు క్వాలిఫై అయ్యానని తెలిపారు.నేను సివిల్ సర్వెంట్ కావాలన్నది అమ్మ కల. గ్రూప్1సాధించి అమ్మ కలను నెరవేర్చారు ప్రమోద్ సాయి.

# అక్రమంగ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత: మద్దూర్ ఎస్సై విజయ్.



**మన ప్రజాప్రతినిధి//మద్దూరు ఏప్రిల్ 01:** మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా బూనీడు వాగు నుంచి మంగళవారం మధ్యాహ్నం మూడున్నర గంటలకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను No. TS06UD 1590, ట్రాలీ నెంబర్ TS 06UD 1589 గల ట్రాక్టర్ డ్రైవర్ పోలీసులను చూసి పారిపోగా అట్టి ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కి తరలించి ట్రాక్టర్ యజమాని మొగలప్ప పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం.మద్దూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# ఎస్ ఆర్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిర ప్రారంభోత్సవం

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హన్మకొండ ఎస్ ఆర్ యూనివర్సిటీ మరియు నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) సంయుక్తంగా 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని ఏప్రిల్ 1,2025న జెడ్పిహెచ్ఎస్, ఎల్లాపూర్‌లో ప్రారంభించారు. ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 7, 2025 వరకు కొనసాగనున్న ఈ శిబిరం విద్యార్థులలో సామాజిక బాధ్యత, సమాజానికి సేవ మరియు పర్యావరణ అవగాహనను పెంపొందించడానికి లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి డా. ఆర్. అర్చన రెడ్డి, రిజిస్ట్రార్, డా. జి. భూపాల్ రాజ్, డీన్, సోఏ, డా. ఎ.వి.వి. సుధాకర్, డీన్, ఎస్‌డబ్ల్యూ, ప్రధాన ఆదరణదారు. డా. కె. రవీందర్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త, సంయోజకుడు. మి. పి. సంపత్, హెడ్ మాస్టర్, జెడ్పిహెచ్ఎస్ ఎల్లాపూర్, డా. ఆర్. భార్గవ, మెడికల్ ఆఫీసర్, హసన్‌పర్తి మండలం, జి. దివ్య రాణి,




కార్పొరేటర్, 65వ డివిజన్, కె. అరుణ, జెడ్పిహెచ్ఎస్ కమిటీ చైర్‌పర్సన్, ఎల్లాపూర్, వై. ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, ఎస్సీ విభాగం, హన్మకొండ జిల్లా, ఎన్. సునీల్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎల్లాపూర్,గ్రామ పెద్దలు మధుసూదన్ రెడ్డి, దుర్గాప్రసాద్, కుమారస్వామి, భిక్షపతి, బన్నీ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఏ. శ్రీరామ్, ఎన్ఎస్ఎస్ అధ్యక్షుడు, శిబిర ఇంచార్జ్ ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త డా. కె. రవీందర్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ ప్రత్యేక శిబిరం విద్యార్థుల్లో స్వచ్ఛంద సేవా భావాన్ని, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో పాల్గొనే ప్రేరణను పెంపొందించడానికి ఎంతగానో దోహద పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో స్వచ్ఛతా డ్రైవ్‌లు, ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, స్థానిక ప్రజల కోసం నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.యూనివర్సిటీ యాజమాన్యం, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తమ కృషిని అంకితం చేయాలని సంకల్పించారు. ఎస్ ఆర్ యూనివర్సిటీ యొక్క సామాజిక బాధ్యత మరియు సమాజ సేవ పట్ల నిబద్ధతకు ఈ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రామాణికంగా నిలుస్తోంది. అని పేర్కొన్నారు.

# ఆర్టిఐ కమిషనర్ నియమాకమెప్పుడు

### నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవిరాజ్రాథోడ్ గడువు దాటినా స్పందనేది?రాష్ట్రంలో

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జిల్లా** :సమాచారం తెలుసుకునే హక్కు ఉన్నాట్టా లేనట్టా అనే విమర్శలు వస్తున్నాయి. ఆర్టీఐ కమిషనర్ కార్యాలయానికి రోజులు తరబడి వచ్చేవారు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది నెలలుగా ఆర్టీఐ ప్రధాన కమిషనర్, ఇతర కమిషనర్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయక పోవడంతో సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్త ప్రభుత్వం వచ్చి సుమారు 15 నెలలు దాటినా ఆయా పోస్టులను భర్తీ చేయక పోవడంతో పలు అనుమానాల వ్యక్తం అవుతున్నాయి.సమాచార హక్కు చట్టం విషయంలో న్యాయస్థానాల తీర్పులను కూడా ప్రభుత్వం పక్కన పెట్టిందనే ఆరోపణలు వస్తున్నాయి. నోటిఫికేషన్ ఇచ్చి దరఖాస్తులు స్వీకరించి నెలలు గడుస్తున్నా ఒక్క అడుగు కూడా ముందుకు పడటం లేదు. సమాచార హక్కు కమిషనరేట్లో ఏ కమిషనర్ లేక దరఖాస్తులు పేరుకు పోతుంటే దరఖాస్తు దారులు మాత్రం సదరు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రధాన కమిషనర్తో పాటు కమిషనర్లను నియమిస్తానంటూ రేవంత్రెడ్డి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని వారు ప్రశ్నిస్తు న్నారు. వాస్తవానికి కమిషనర్ల పదవి కాలం ఫిబ్రవరి 2023 నాటికే ముగిసింది. అప్పటి నుంచి సమాచర హక్కు ప్రజలకు అందని ద్రాక్షగానే మిగిలింది. కమిషనర్లు లేక పోవడంతో సుమారు 30 నుంచి 40 వేల వరకు ఉన్న ఫైళ్ళు పెండింగ్లో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వివిద జిల్లాల నుంచి రాష్ట్ర



సమాచార కమిషనర్ల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వారికి మా చేతుల్లో ఏమి ఉంది అనే సమాధానం ఆర్టీఐ కమిషనర్ కార్యాలయ సిబ్బంది నుంచి వస్తోంది. దీంతో ఇదెక్కడి పాలన అంటూ నిర్వేదం వ్యక్తం చేస్తున్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు ప్రభుత్వాలను ఆదేశించిన ఫలితంగా కమిషనర్ల ఏర్పాటుకు 2023 జూన్ 12న నోటిఫికేషన్ విడుదలై, అదే నెల 29 నాటికి దరఖాస్తుల గడువు తేదీ కూడా ముగిసిపోయింది. గత ప్రభుత్వం లో జులై 2023 నాటికి సుమారు 350 మంది ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు. పాత, కొత్త దరఖా స్తులన్ని కలిపి సుమారు 800కుపైగా దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో సుమారు 60 మందికి పైగా రిటైర్డ్ ఐఎస్ఎస్, ఐపిఎస్ ఆఫీసర్లు కూడా ఉన్నారు.ఆర్టీఐ ప్రధాన కమిషనర్ల పోస్టుల కోసం 1:3 చొప్పన షార్ట్ లిస్టును తయారు చేశారు. నియకమాకం విషయంలో ప్రకియ కొనసాగుతుందని గత ప్రభుత్వం కోర్టుకు కూడా నివేదించి. ఇందుకు సంబంధించిన నివేదికను కూడా గడువు తేదీ నాటికి అందించిందని రవి రాజ్ రాథోడ్ అన్నారు. గడువు పూర్తయినా ప్రభుత్వం స్పందించక పోవడంతో కోర్టు దిక్కారణ కింద కోర్టు మెట్లు ఎక్కేందుకు పలువురు సిద్ధం అవుతున్నారు.

# హనుమకొండ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపి

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మంగళవారం హనుమకొండ డివిజన్ పరిధిలోని సుబేదారి, హన్మకొండ, కెయూసి పోలీస్ స్టేషన్లతో పాటు హన్మకొండ ట్రాఫిక్, సుబేదారి మహిళా పోలీస్ స్టేషన్లను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా హన్మకొండ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకొవడంతో పాటు స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి .స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.




అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలు సూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పని సరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితి గతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని. ట్రై సిటి పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందు కొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, ఇన్స్‌స్పెక్టర్లు సతీష్,సత్యనారాయణ, రవి కుమార్,సీతారెడ్డి,సువర్ణతో పాటు స్టేషన్ ఎస్.ఐలు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుంది



### కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల వారికి సమన్యాయం
### కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లలో దొడ్డు బియ్యం అందజేసింది
### ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది
### సిద్దిపేట పట్టణంలోని పలు వార్డులలో రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ

**మనప్రజాప్రతినిధి//నల్లగొండ:**తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న వారికి నేటి నుంచి ప్రతి నెల సన్న బియ్యం అందజేస్తాం అని, కాంగ్రెస్



ది ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. మంగళవారం సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో రేషన్ కార్డు దారులకు డిసిఎస్వో తనుజ, రెవెన్యూ అధికారులతో కలిసి వారు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల రేషన్ కార్డులో ఉన్న వ్యక్తులకు ఒక్కరికి ఆరు కిలోలు చొప్పున బియ్యాన్ని అందజేస్తామని, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. లబ్ధిదారులకు సన్న బియ్యం అందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి సాహాసపేతమైన నిర్ణయం తీసుకున్నారని, గత పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో నిరుపేదలకు సన్న బియ్యం అందిస్తాం అన్న ఆలోచన కూడా లేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నాయకత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని, అర్హుల అందరికీ త్వరలోనే రేషన్ కార్డులు కూడా ప్రభుత్వం అందజేస్తుందన్నారు. అలాగే స్థానిక ముప్పై ఏడవ వార్డులో కౌన్సిలర్ షాకి బాల లక్ష్మి ఆనంద్ ఆధ్వర్యంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బొమ్మల యాదగిరి, మహిళా జిల్లా అధ్యక్షురాలు ముద్దంలక్ష్మి, వంగరి నాగరాజు, కలీముద్దీన్, మార్క సతీష్ గౌడ్, ఆలకుంట మహేందర్, పయ్యావుల ఎల్లం, పూర్ణిమ బుచ్చిరెడ్డి, సలీం, గయాజుద్దీన్, వహాబ్, అజ్మత్ మజార్ మలిక్, సలీం చెంది శీను, అరవింద్, రాకేష్, రాజిరెడ్డి, సన్న రజిని, తదితరులు పాల్గొన్నారు.

# జిపి రాష్ట్ర 2వ మహాసభలను జయప్రదం చేయండి

### ఘట్టమ్మ. మండల అధ్యక్షురాలు

**వనపర్తి జిల్లా1 మన ప్రజా ప్రతినిధి:**ఏప్రిల్ 5 న నారాయణపేటలో జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (TUCI) రాష్ట్ర రెండవ సభ పోస్టర్లను పెద్దమందడిలో ఎంపీడిఓ ఆఫీస్ అవరణలో గోడ వాలు పోస్టర్స్ ఆవిష్కరించారు మండల అధ్యక్షురాలు ఘట్టమ్మ. ఈ సందర్భంగా ఘట్టమ్మ మాట్లాడుతూ, రాష్ట్ర మహాసభకు గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు ముఖ్యవక్తలుగా TUCI రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సూర్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.హన్మేష్ ,జిపి.యూనియన్ అధ్యక్షులు కొత్తపల్లి రవి, పి.అరుణ్ కుమారు లు హాజరు కానున్నారన్నారు. ఈ మహాసభలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ , కర్తవ్యాలను రూపొందించుకొని పోరాటాలకు కార్మిక వర్గాన్ని సిద్ధం చేయడానికి పూనుకుంటుందని తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రతినెల జీతాలు ఇవ్వాలని, మా సమస్యలన్నీ పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (TUCI) మండల నాయకులు శాంతన్న, రేణుక, చంద్రయ్య, కొండన్న, సత్తన్న, అలివేల, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

